సజావుగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

వికారాబాద్, మే 25 : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా జరిగాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 1561 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 1433 మంది పరీక్షలు రాశారు. 128 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 231 మంది రాయాల్సి ఉండగా 213 మంది రాశారు. 18 మంది విద్యార్థులు హాజరు కాలేదు. మొత్తం 1792 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 1646 మంది రాశారు. మిగిలిన 146 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని ఇంటర్ నోడల్ అధికారి తెలిపారు. అలాగు రెండో సంవత్సరంలో జనరల్ విద్యార్థులు 730 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 694 మంది పరీక్షలు రాశారు. 36 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 193 మంది రాయాల్సి ఉండగా 186 మంది రాశారు. ఏడుగురు హాజరు కాలే. మొత్తం 923 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 880 మంది రాశారు. మిగిలిన 43 మంది విద్యార్థులు హాజరు కాలేదని నోడల్ అధికారి వివరించారు.

నేడు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

కులకచర్ల, మే 25 :మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయనున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు, కులకచర్ల ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కులకచర్ల మండలంలో 391 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. గ్రామ పంచాయతీలవారిగా చూస్తే అల్లాపూర్ 8, అంతారం 26, బండమీదితండా 6, బండవెల్కిచర్ల 27, బిందెంగడ్డతండా 8, బొంరెడ్డిపల్లి 9, బోట్యా నాయక్ తండా 8, చాపలగూడెం 8, చెల్లాపూర్ 10, చెరువుముందలితండా(ఎ) 9, చెరువు ముంద లితండా(కె) 9, దాస్యనాయక్‌తండా 6, ఎత్తుకాల్వతండా 8, ఘనాపూర్ 9, గోరిగడ్డతండా 8, హన్మ్యనాయక్‌తండా 7, ఇప్పాయిపల్లి 18, కామునిపల్లి 9, కులకచర్ల 50, కుస్మ సముద్రం 18, లాల్‌సింగ్‌తండా 8, ముజాహిద్‌పూర్ 21, పటేల్‌చెరువుతండా 9, పీరంపల్లి 9, పుట్టపహాడ్ 18, రాంనగర్ 5, రాంరెడ్డిపల్లి 8, సాల్వీడ్ 18, తిర్మలాపూర్ 12, ఎర్రగోవింద్‌తండా 4 మంజూరైనట్లు తెలిపారు. లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యు లు, జిల్లా, మండలాల నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

కులకచర్ల, మే 25: మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామానికి చెందిన కిన్నెర రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి ఆదేశాలమేరకు కులకచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్ ఆంజనేయులు అంత్య క్రియలకు ఐదువేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు భీమయ్య, చంద్రయ్య, సోమలింగం, భాస్కర్, యాదయ్య, మైసయ్య, రాజు, శివ, శ్రీను, సాయన్న, నర్సింహులు, రాములు, కృష్ణయ్య పాల్గొన్నారు. ముజాహిద్‌పూర్ గ్రామ మాజీ సర్పంచ్ లక్ష్మీఆనంద్, బీఆర్ఎస్ నాయకులు పెంటయ్య కిన్నెర రాములమ్మ కుటుంబాన్ని పరామర్శించి రూ. మూడు వేలు ఆర్థిక సాయం అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

దరఖాస్తు చేసుకున్న వారి జాబితా ప్రదర్శన

కులకచర్ల, మే 25: గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అవుట్ సోర్సింగ్ పద్ధతిన నాన్ టీచింగ్ స్టాఫ్ పనిచేసేందుకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకున్నవారి జాబితాను రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో ప్రదర్శించనున్నట్లు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ నాగార్జున రావు, బండవెల్కిచర్ల గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మికాంత్‌రెడ్డి తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని కులకచర్ల(బాలుర), కొడంగల్(బాలుర), తాండూరు బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో నాన్‌టీచింగ్ స్టాఫ్ కుక్ మల్టీపర్పస్ వర్కర్, లాబ్ అటెండర్ ఆఫీస్ సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్ కామ్ డేటా ఎంట్రీ ఆపరేటర్ దరఖాస్తు చేసుకున్నవారి తాత్కాలిక మెరిట్ జాబితా తయారు చేయడం జరిగిందని, ఈ నెల 26 నుండి 28వరకు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ రీజినల్ కోఆర్డినేటర్ కార్యాలయంలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. ఏవైపా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 26 నుంచి 28 వరకు రాతపూర్వకంగా రీజినల్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

డ్రైవర్ అజాగ్రత్తతో మహిళకు తీవ్ర గాయాలు

యాలాల్, మే25: ఆర్టీసీ డ్రైవర్ అజాగ్రత్తతో మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన కరణ్‌కోట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.... తాండూరు మండలం కరణ్‌కోట్ గ్రామానికి చెందిన బాయిమళ్ల బాలమణి(54) తన తల్లిని తాండూరుకు వెళ్లే బస్సును ఎక్కించేందుకు స్థానిక బస్‌స్టాండ్‌కు వచ్చింది. అక్కడికి వచ్చిన తాండూరు బస్సు టీజీ34 0059 ఎక్కించింది. బాలమణి బస్సు దిగుతున్న క్రమంలో డైవర్ బస్సును ముందుకు తీయడంతో బాలమణి ఎడమ కాలు మీది నుంచి బస్సు టైర్ వెళ్లడంతో కాలుకు తీవ్రమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం తాండూరు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపారు.

అనుమానంతో భార్యపై హత్యాయత్నం..

బంజారాహిల్స్, మే 25: భార్యపై అనుమానం పెంచుకున్న భర్త ఆమెను నరికి చంపేందుకు యత్నించాడు. తూర్పు గోదావరి జిల్లా అగ్రహారానికి చెందిన అప్పలరాజు (51) సినీ ఇండస్ట్రీకి చెందిన ఓ సంస్థలో డ్రైవర్‌గా పనిచేస్తూ ఫిలింనగర్‌లోని జ్ఞానీ జైల్‌సింగ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. అతడికి భార్య వెంకటరమణమ్మ(40)తో పాటు ఇద్దరు పిల్లలున్నారు. భార్య కూడా షూటింగ్‌లకు వెళ్తుంటుంది. కాగా తన భార్య మరొకరితో స్నేహంగా ఉంటుందన్న అనుమానం పెంచుకున్న అప్పలరాజు తరచూ ఆమెతో గొడవపడేవాడు. ఈ క్రమంలో ఆమెను ఎలాగైనా అంతం చేయాలనే లక్ష్యంతో 15 రోజుల క్రితం సొంతూరుకు వెళ్లి కొబ్బరిబోండాలు కొట్టే కత్తిని తీసుకొచ్చాడు. శనివారం రాత్రి భార్యతో ఇదే విషయంలో గొడవ పడ్డాడు. ముందుగా వేసుకున్న ప్లాన్ ప్రకారం గొడవ పెద్దవగానే కత్తితో నరికేందుకు ప్రయత్నించడంతో అప్రమత్తమైన వెంకటరమణమ్మ చేతి అడ్డం పెట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మరోసారి దాడికి యత్నించడంతో ఇంట్లోంచి బయటకు పరుగులు పెట్టింది. ఆమెను చంపేందుకు ప్రయత్నిస్తున్న అప్పలరాజును స్థానికులు అడ్డుకున్నారు. ఈ మేరకు బాధితురాలు ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

భగీరథ నీటిలో దుర్వాసన

వికారాబాద్ మున్సిపల్ కార్యాలయం, దుర్వాసనతో వచ్చిన మిషన్ భగీరథ నీరు

వికారాబాద్, మే 25: వికారాబాద్ మున్సిపల్ ఇంద్రానగర్ కాలనీలో ఆదివారం కొన్ని ఇండ్లకు మిషన్ భగీరథ నీటిలో దుర్వాసన వచ్చింది. దీంతో ప్రజలు నీటిని రోడ్డు పై వదిలేశారు. ఈ విషయాన్ని వాటర్‌మెన్‌కు సమాచారం ఇవ్వడంతో వెంటనే నీటి సరఫరాను నిలిపివేశారు. కాలనీలో మిషన్ భగీరథ పైప్‌లైన్ డ్రైనేజీ నీటిలో కలిసి పోయి దుర్వాసన వస్తుందని కాలనీ వాసులు తెలిపారు. అదే విధంగా రాజీవ్‌గృహకల్ప, ఆలంపల్లి తదితర కాలనీల్లో కొన్ని చోట్ల కూడా మిషన్ భగీరథ నీటిలో డ్రైనేజీ వాసన వస్తుందని స్థాని కులు తెలిపారు. పట్టణంలో పలు కాలనీలలో మిషన్ భగీరథ నీటిలో డ్రైనేజీ నీరు కలిసిపోతుందని దానిని గుర్తించాలని , స్వచ్ఛమైన నీటిని అందించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

స్వచ్ఛమైన నీటిని అందించాలి

మిషన్ భగీరథ నీటిలో డ్రైనేజీ వాసన రావడంతో వెంటనే నీటిని వదిలేశాం. సమీపంలో ఉన్న బోరు నుంచి నీటిని తెచ్చు కుంటున్నాం. ఎక్కడ మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్ పగిలిందో కాని కంపు భరిం చలేక పోతున్నాం. నీటిని పట్టుకోవాలంటేనే ముక్కు మూసు కోవాల్సిన పరిస్థితి వస్తుంది. కాలనీలో ఫిల్టర్ వాటర్ నుంచే తాగేందుకు నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుంది **–లక్ష్మమ్మ, ఇంద్రానగర్, వికారాబాద్**

ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి

నిర్వాహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

ధారూరు,మే 25 ; ప్రస్తుతం జిల్లాలో నెలకొన్న అకాల వర్షాల పరిస్థితులలో కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని తక్షణమే కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఆదేశించారు. ఆదివారం ధారూరు మండల పరిధిలోని గట్టేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటా యించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యంగా కారు నడిపి..

విజయరాజ్ (ఫైల్)

పీర్జాదిగూడ, మే 25: అజాగ్రత్త డ్రైవింగ్ ఓ బాలుడి మృతికి కారణమైంది. ఈ ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. పర్వతాపూర్ భూలక్ష్మినగర్ కాలనీలో నివసించే చౌహాన్ రాజ్‌కుమార్‌కు విజయరాజ్ (18 నెలలు) కుమారుడు ఉన్నాడు. శనివారం రాత్రి విజయరాజ్ ఇంటి బయట ఆడుకుంటుండగా పక్కనే నివాసముండే శ్రీనాథ్ కారు నిర్లక్ష్యంగా నడుపుతూ బాలుడి తలపై నుంచి పోనిచ్చాడు. దీంతో విజయరాజ్ తీవ్ర గాయాల పాలు కాగా కుటుంబ సభ్యులు ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి అప్పటికే బాలుడు మృతి చెందినట్లు ప్రకటించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఆదివారం శ్రీనాథ్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

261 వాహనాల వేలానికి సన్నాహాలు

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ కారణాలతో స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనాలలో ఎవరు క్లెయిమ్ చేయని వాటిని బహిరంగ వేలంలో విక్రయించేందు సన్నాహాలు చేస్తున్నట్లు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఈ 261 ద్విచక్రవాహనాలు అంబర్‌పేట్‌లోని కార్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్‌లో ఉన్నాయని తెలిపారు. ఈ వేలంపై అభ్యంతరాలు ఉన్నవారు ఆరు నెలలలోపు సంబంధిత వాహనం ధ్రువపత్రాలు, హైపోతికేషన్‌తో రాచకొండ కార్ హెడ్‌క్వార్టర్ డీసీపీకి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆయా వాహనాలకు సంబంధించిన వివరాలు రాచకొండ పోలీస్ వెబ్‌సైట్ రాచకొండ పోలీస్.తెలంగాణ.జీవోవి.ఇన్(అదర్ సర్వీసెస్-అబాండెడ్ వెహికల్ లిస్ట్ -2025) ((www.rachakonda police.telangana.gov.in) (other service - abndoned vechile list-2025)లో అందుబాటులో ఉన్నాయని సూచించారు. డీసీపీతో ముందస్తు అనుమతి కోరి ఈ వాహనాలను తనిఖీ చేసుకోవచ్చని సూచించారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి..

ఘట్ కేసర్, మే 25: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. ఈ ఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో ఆదివారం జరిగింది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధి యంనంపేట్ సమీపంలో పట్టాల పక్కన నడుస్తున్న ఒక వ్యక్తి(60)ని గోల్కొండ ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని.. బట్టతల, తెల్లని గడ్డంతో ఎత్తు 5.6 అడుగులు, నలుపు రంగు కలిగి ఉన్నాడని.. ఆచూకీ తెలిసిన వారు సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ 8712658581, దర్యాప్తు అధికారి 9666 280808ని సంప్రదించాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుపుతున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వరరావు తెలిపారు.

బోగి మారేందుకు ప్రయత్నించి

వివాహిత మృతి

చర్లపల్లి, మే 25: ప్లాట్‌ఫారం నుంచి బోగిలోకి ఎక్కుతుండగా కాలు జారి రైలు ప్రమాదానికి గురై వివాహిత మరణించిన ఘటన చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో ఆదివారం జరిగింది. పోలీసులు, రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..

'రాజమండ్రికి చెందిన మట్టల వెంకటేశ్ తన భార్య శ్వేత (33), ఇద్దరు పిల్లలతో కలిసి లింగంపల్లిలో నివాసముంటున్నాడు. ఆదివారం రాజమండ్రి వెళ్లేందుకు లింగపల్లి నుంచి బయలుదేరిన జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో వారికి కన్ఫర్మ్ అయిన ఢీ8 బోగిలో కాకుండా ఢీ 3 లో ఎక్కారు. బోగి మారేందుకు వీలు కాకపోవడంతో చర్లపల్లి రైల్వేస్టేషన్‌లో తన పిల్లలతో పాటు రైలు దిగిన శ్వేత, ఢీ8లో పిల్లలను ఎక్కించింది. వెంటనే రైలు కదలడంతో తాను రైలెక్కే ప్రయత్నం చేయగా కాలు జారీ రైలు ఫ్లాట్‌ఫారం మధ్యలో ఇరుక్కున్నాయి. కాళ్లు ఇరుక్కుపోయి రెండు రౌండ్లు తిరిగి, తల పగిలి, ఎడమ కాలు పాదం తెగి పడి తీవ్రరక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందిందని' తెలిపారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతురాలికి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని అప్పగించారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 75 మందికి జైలు

సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వారం రోజుల వ్యవధిలో 75 మంది మందుబాబులను జైలుకు పంపినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. మే 17 నుంచి 23 వరకు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 917 కేసులు నమోదయ్యాయని, ఇందులో 779 మంది ద్విచక్ర వాహనదారులే ఉన్నారన్నారు. బీఏసీ కౌంట్ 200కు పైగా వచ్చిన వారిలో 38 మంది ఉన్నారని, ఇద్దరు మహిళలు మద్యం సేవించి వాహ నం నడుపుతుంటే కేసు పెట్టామన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ప్రమాదాల నివారణే లక్ష్యంగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

సైబరాబాద్‌లో 252 మంది..

మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 252 మందిని సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి పట్టుకున్నారు. వీరిలో 199 మంది ద్విచక్ర వాహనదారులే ఉండగా.. 10 మంది త్రిచక్ర.. 43 మంది నాలుగు చక్రాల వాహనదారులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలా ఉండగా బ్రీత్ ఎనలైజర్ పరీక్షల్లో 35ఎంజీ/100ఎంఎల్ నుంచి 200ఎంజీ/100ఎంఎల్ మధ్య 228 మంది, 200ఎంజీ/100ఎంఎల్ నుంచి 300ఎంజీ/100ఎంఎల్ మధ్య 18 మంది, 301ఎంజీ/100ఎంఎల్ నుంచి 500ఎంజీ/100ఎంఎల్ మధ్య 6 మందికి బీఏసీ రేంజ్ ఉన్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

నగలు కొని.. ఫోన్ పే చేసినట్లు చూపి

నగల వ్యాపారిని బురిడీ కొట్టించిన మహిళ

వెంగళరావునగర్, మే 25: బంగారం కొనేందుకు పిల్లాడితో నగల షాపుకు వచ్చిన ఓ మహిళ కొనుగోలు అనంతరం ఫోన్ పే చేసినట్టుగా తప్పుడు మేసేజ్ చూపించి ఉడాయించిన ఘటన ఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం..అమీర్‌పేట్‌లోని సురేందర్ సింగ్ అనే వ్యాపారి మయూరి జ్యూవెల్లరీ నిర్వహిస్తున్నాడు. శనివారం ఓ మహిళ పిల్లాడితో కలిసి నగలు కొనేందుకు వచ్చింది. ఈ సందర్భంగా 2.95 గ్రాముల బ్రాస్‌లెట్‌ను కొనుగోలు చేసింది.దీని ఖరీదు రూ.33 వేల మూడు వందలు కాగా ఈ మొత్తాన్ని ఫోన్ పే ద్వారా చెల్లిస్తానని చెప్పి నగదు పంపిన తర్వాత వచ్చిన మెసేజ్‌ను షాపు యజమానికి చూపించి వెళ్లిపోయింది. కొద్ది సేపటి తరువాత షాపు యజమాని తన ఫోన్లో బ్యాలెన్స్ చెక్ చేయడంతో కనిపించలేదు. దీంతో మోసపోయానని గ్రహించి ఎస్.ఆర్.నగర్ పోలీస్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రశాంతంగా గ్రామపాలన అధికారి పరీక్ష



కలెక్టర్ సమక్షంలో ప్రశ్నపత్రాల సీల్‌ను ఓపెన్ చేస్తున్న అధికారులు

వికారాబాద్, మే 25: గ్రామ పాలన అధికారి పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆదివారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గ్రామ పాలన అధికారి పరీక్ష ను నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను కలెక్టర్ , అధికారులు పరిశీలించారు. పరీక్షకు 150 మంది అభ్యర్థులకు గాను 143 మంది అభ్యర్థులు హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. ముందుగా కలెక్టర్ ప్రశ్నపత్రాలను సంబంధిత అధికారుల సమక్షంలో సీల్ ఓపెన్ చేశారు. కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డీటీడీవో కమలాకర్ రెడ్డి, ఆర్డీవో వాసు చంద్ర, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, ఈ-సెక్షన్ సూపరింటెండెంట్ నేహామత్ అలీ పాల్గొన్నారు.

కొడంగల్, మే 25ః మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని శ్రీ మహాదేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు కొనసాగాయి. సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీమాణికేశ మహాసంస్థాన్ పీఠాధిపతులు శంకర్ స్వామిజీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లక్ష విగ్రహాల పంపిణీ లక్ష్యంతో దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తూ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహాలను సామూహిక కుంకుమార్చన అనంతరం అందజేశారు. ఇప్పటి వరకు ఆరు వేల పైచిలుకు విగ్రహాలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి 16వందల విగ్రహాలను ఆదివారం మహాదేవుని ఆలయంలో 201 విగ్రహాలను అందించినట్లు తెలిపారు.

14 వ అంతస్తు నుంచి పడి

మేస్త్రీ దుర్మరణం

పూణేలో ఘటన
మృతుడు గోరిగడ్డ తండా వాసి

కులకచర్ల, మే 25 : కులకచర్ల మండలం గోరిగడ్డతండాకు చెందిన టీక్యానాయక్ (46) భార్య లక్ష్మి, కుమారులు సునీల్, విశాల్‌లతో కలిసి పూణేలోని వర్ధ్యా రాం నగర్ ప్రాంతంలో భవననిర్మాణంలో మేస్త్రీగా 25 సంవత్స రాలుగా పనిచేస్తున్నాడు. గ్రామంలో వా రి తల్లిదండ్రులు టికీబాయి, బద్రీనాయక్‌ల దగ్గరకు అప్పుడప్పుడూ వచ్చి వెళుతుం టారు. గోరిగడ్డ తండాలో వారి అన్న కూ తురి వివాహానికి హాజరై నాలుగు రోజుల క్రితమే పూణేకు వెళ్లారు. కాగా ఎప్పటిలాగే ఆదివారం భవనిర్మాణం పనులు నిర్వ హించేం దుకు వెళ్లగా 14వ అంతస్తులో పనిచేస్తున్న టీక్యానాయక్ ప్రమాదవశాత్తు కిందపడి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు.

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల సీజ్

కులకచర్ల, మే 25 : అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు కులకచర్ల ఎస్ఐ రమేశ్ తెలిపారు. మండల పరిధిలోని బొంరెడ్డిపల్లి గ్రా మా నికి చెందిన ప్రభాకర్‌రెడ్డి, రామ కృష్ణ లకు చెందిన రెండు ట్రాక్టర్లలో అనుమతి లేకుం డా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ నిమ్మల మల్లేష్ గౌడ్, తండ్రి: వెంకటయ్య గౌడ్, నివాసం: ఇం.నెం. 6-24, తుక్కుగూడ, మంఖల్, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా వారితో ఈ క్రింది వాటిని కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, తుక్కుగూడ మున్సిపాలిటీ, మంఖల్ గ్రామంలో ఉన్న సర్వే నెం. 499/ఉ లో ఎక. 1.00 గుంటల విస్తీర్ణంలో ఉన్న వ్యవసాయ భూమి మరియు దీని **సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నెం. 506/భాగంలో భూమి, **దక్షిణం:** సర్వే నెం. 499/భాగంలో భూమి, **తూరు:** సర్వే నెం. 499/భాగంలో భూమి, **పడమర:** రోడ్.

పైన పేర్కొన్న లావాదేవీకి లేదా పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించి ఏదైనా క్లెయిమ్, ఆసక్తి, హక్కుపై ఎవరికైనా అభ్యంతరం ఉంటే, ఈ నోటీసు ప్రచురించబడిన **ఏడు రోజుల** లోపు సహాయక పత్రాలతో వ్రాతపూర్వకంగా దిగువ సంతకందారుకు తెలియజేయాలి. లేకపోతే, నా క్లయింట్ అటువంటి అభ్యంతరాలు/క్లెయిమ్‌లు లేవని భావించి లావాదేవీని కొనసాగిస్తారు. నిర్ణీత వ్యవధి తర్వాత లేవనెత్తిన ఏవైనా క్లెయిమ్‌లు లేదా అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోరు.

అజ్జల్ రవిబాబు, అడ్వకేట్
601, ఇం.నెం. 1-8-702/35/ఎ, 6వ అంతస్తు, విండ్సర్ ప్లాజా, నల్లకుంట, శంకర్‌మఠ్ దగ్గర, హైదరాబాద్-500 044,
ఇ-మెయిల్: ajgalassociates@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LEASE REQUIRED

★సంవత్సరం లీజుకు 10 Acres to 15 Acres భూమి కావాలి. కొత్తూరు, షాద్‌నగర్, తిమ్మాపూర్ పరిసర ప్రాంతాలవారు 15 సంవత్సరాలు సంప్రదించండి: 9182757179
NT-342957

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లాభాలంటారు.. సున్నాలు పెడుతారు

వాట్సాప్ గ్రూప్‌లో నెంబర్ యాడ్ చేసి నట్టేటా ముంచుతున్న సైబర్ నేరగాళ్లు

ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్‌లో రోజు రూ.2 కోట్లకు పైగా దోచేస్తున్న మోసగాళ్లు

సిటీబ్యూరో, మే 25 (నమస్తే తెలంగాణ): వాట్సాప్ మేసేజ్‌లతో పాటు తెలియని గ్రూపుల్లో యాడ్ అవుతున్న కొందరు అక్కడ నడుస్తున్న చర్చలు నిజమని నమ్మి నిండా మునుగుతున్నారు. వాట్సాప్, టెలిగ్రామ్‌లలో గుర్తుతెలియని వ్యక్తులు ఇన్వెస్ట్‌మెంట్, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో వివిధ గ్రూపులు తయారు చేసి అందులో కొత్తవారిని చేరుస్తున్నారు. అయితే ఆయా గ్రూపుల్లో సగానికి పైగా సైబర్‌ఛీటర్లే ఉంటారు. వీరంతా పెట్టుబడులు, వాటిపై వచ్చే లాభాల గూర్చి చర్చిస్తుంటారు. ఈ గ్రూపుల్లో జరుగుతున్న చర్చలు నిజమని నమ్మి పెట్టుబడులు పెడుతున్న ప్రైవేట్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇల్లు గుల్ల చేసుకుంటున్నారు. మే 21, 22 తేదీల్లో ఇలాంటి కేసులు అనేకం రాచకొండ సైబర్ క్రైం ఠాణాలో నమోదయ్యాయి.

● దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి న్యూ క్యాస్టిల్లో అడ్వర్‌టైజింగ్ ఆన్‌లైన్ అసైన్‌మెంట్ గ్రూప్ 020లో చేరాడు. గూగుల్ మ్యాప్స్‌లో రేటింగ్ అంటూ పార్ట్‌టైమ్ ఉద్యోగం కోసం అందులో చేరిన బాధితుడు మొదట రూ.2 వేల పెట్టుబడి పెట్టాడు. అతడు పె